విశాలాంధ్ర కృష్ణా జిల్లా

విజయవాడ వాకర్స్ అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ మహోత్సవాలు

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ వాకర్స్ అసోసియేషన్ స్థాపించి 26 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 3 వతేదీ ఆదివారం ఉదయం 9 గంటలనుండి రాత్రి 10 గంటలవరకు బందరు రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో సిల్వర్ జూబ్లీ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు మోటూరు ప్రభాకరరావు తెలిపారు . ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ స్థాపించిన దగ్గరనుండి ఇప్పటివరకు వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్లుగా పని చేసిన 20 మంది మరియు వాకర్స్ జిల్లా-202 గవర్నర్లుగా పనిచేసిన 20 మంది మరియు విజయవాడ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా పనిచేసిన అందరికి సత్కారం చేస్తామన్నారు. పాడుతా తీయగా ఈటీవి విన్నర్ కీర్తన, రిషిల్ ఇద్దరిచే సిని సంగీత విభావరి నిర్వహించబడునన్నారు. తొండపు హనుమంతరావు మాట్లాడుతూ ప్రతిరోజూ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉదయం 5.30 నుండి 6.30 వరకు నడక, మరియు 6.30 నుండి 7.30 వరకు స్టాండింగ్ యోగా చేయుచున్నామన్నారు. ప్రతి సంవత్సరం వేసవిలో 45 నుండి 60రోజులపాటు వాకర్స్ అందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయుచున్నామని ప్రతి సంవత్సరము అసోసియేషన్ వార్షికోత్సవంలో ప్రభుత్వ స్కూళ్ళలో 10 వతరగతి పాసై వివిధ కాలేజీలలో చదువుతున్న 60 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికీ రు.2000లు చొప్పున స్కాలర్షిప్పు అందించుచున్నామన్నారు. కార్తీకమాసంలో సభ్యులందరితో వన భోజనములు నిర్వహించుచున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఉయ్యూరు సాంబిరెడ్డి, ముఖ్య కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, మద్దినేని చంద్రశేఖర్, కే చంద్రశేఖర్ ఆలమూరు అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సహకారంతో అన్న సంతర్పణ

విశాలాంధ్ర అవనిగడ్డ : జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం 34 వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 34వ శనివారం ఎన్.ఆర్.ఐ గుణుకుల సూర్య జనసేన ఆర్థిక సహకారంతో నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో 250 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి సభ్యులు బొప్పణ బాను, జనసైనికులు తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనేయులు, తుంగల సరేష్, పప్పుశెట్టి శ్రీను, రోహిత్‌లతో పాటు పలువురు పాల్గొని వారి సేవలందించారు.

ఇంటర్ పరీక్షలకు ఐదుగురు గైర్హాజరు

విశాలాంధ్ర -కూచిపూడి: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 166 మందికి 161 మంది హాజరయ్యారు. ఆ కళాశా లలో జనరల్ కోర్సు.విద్యార్థులు సెకండ్ లాంగ్వేజ్ (హిందీ, తెలుగు, సంస్కృతం,), ఒకేషనల్ కోర్సు విద్యార్థులు జి ఎఫ్ సి(జనరల్ ఫౌండేషన్ కోర్స్) పరీక్షలు రాశారు ఈ విషయాన్ని సిఎస్ కే .మహేష్ బాబు, డి ఓ ఏ శ్రీనివాసరావు తెలిపారు.

రెండు చుక్కలతో పోలియోను నిరోధించవచ్చు

విశాలాంధ్ర -కూచిపూడి: మొవ్వ నిడుమోలు పిహెచ్.సిలపరిధిలో గల 16 సచివాలయాలలో ఆదివారం నిర్వహించేపల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్టు మొవ్వవైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి తెలిపారు. ఆమె ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఎం భగవాన్, సిబ్బందితో కలసి శనివారం మొవ్వలోర్యాలీ నిర్వహించారు. ఇప్పటికే గ్రామాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లతో కలిసి అవగాహన కల్పించామని తెలిపారు. మొవ్వ మండలంలో 42 కేంద్రాలలో 4,344 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు లక్ష్యమని వివరించారు, మొవ్వ, కూచిపూడి బస్ స్టేషన్ లో కూడా సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని వివరించారు. మండలంలో ఒకమొబైల్ టీం, నాలుగు సూపర్వైజర్ బృందాలు కూడా పర్యటించి పోలియో చుక్కలు వేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డి శంకరరావు, సూపర్వైజర్స్ బి విజయ్ కుమార్, హెచ్.వి. విజయ్ కుమారి, పలువురు సచివాలయ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

ఘనంగా చిట్టిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర అవనిగడ్డ : యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకలను అవనిగడ్డలో పలు చోట్ల పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు పెద్ద ఎత్తున సుభాకాంక్షలు తెలిపారు. శనివారం చిట్టిబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీక్షేత్రంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మరియు చిట్టిబాబు అభిమానుల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం, సామాజిక సేవలతో దివిసీమకే వన్నెతెచ్చిన యాసం గవర్నర్ అవార్డు గ్రహీత పొందిన వ్యక్తి అని అన్నారు. అన్నీ వర్గాల్లో మంచి ఆత్మీయ మిత్రుడిగా యాసం చిట్టిబాబు పేరొందారని, ఎవరికి సమస్య ఉన్నా తన సమస్యగా భావించి ముందుండే వ్యక్తి యాసం చిట్టిబాబు అన్నారు. మండల బుద్ధప్రసాద్ చిట్టిబాబుకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలుపగా మండలి వెంకట్రామ్, కొల్లూరి వెంకటేశ్వరరావులు దుసాలువాతో ఘనంగా సత్కరించారు.

జనసేన పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు వేకువ జామునే చిట్టిబాబును ఇంటి వద్ద కలిసి పూల బొకె అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పి కార్యాలయం సమీపంలోని రవి మోటర్ మెకానిక్ షెడ్డు వద్ద రవి ఆధ్వర్యంలో పెద్ద గజమాలతో చిట్టిబాబును సత్కరించారు. చిట్టిబాబు అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. 3 వ వార్డులోని గుర్రపు చెరువు వద్ద పంచాయితీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాసం చిట్టిబాబు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. 7 వ వార్డులోని క్లబ్ వద్ద చిట్టిబాబు అభిమానులు, బంధుమిత్రులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జనసేన, తెలుగుదేశం పార్టీ, వైసిపి, కాంగ్రెస్, బిజెపి పార్టీ అభిమానులు, బంధుమిత్రులు,స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

బీసీలు పాలకులుగా ఉండాలన్నదే జగన్ లక్ష్యం

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : బలహీనవర్గాలకు సామాజిక న్యాయం జరగటంతో పాటు పాలకులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని రానున్న ఎన్నికల్లో బీసీలు ముఖ్యమంత్రిగా మరలా జగన్‌ను సీఎం చేయాలని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్.మారేష్ ఆంధ్రప్రదేశ్ బి.సి. కమీషన్ మెంబర్ గా నియమతులైన సందర్భంగా శనివారం గాంధీనగర్‌లోని రమాపంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు ప్రధాన వ్యక్తగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాబోయే సార్వతిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాజకీయ నాయకుడు మాత్రమే కాదని... సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. సీఎం జగన్ ప్రజల జీవితాలను బాగుచేస్తున్నారన్నారు. ఆయన పాలనలో బీసీల పిల్లలు అమెరికాలో చదువుకుంటున్నారని తెలిపారు.గత పాలకులు ఓట్ల సమయంలో డబ్బులు, మద్యం, తినడానికి రేషన్ ఇచ్చి చేతులు దులుపుకునే వారని విమర్శించారు. చంద్రబాబు 14 ఏళ్లు పాలించి బీసీలకు చేసిందేం లేదని నుండిపడ్డారు. 'బీసీల పిల్లలు ఫీజులు కట్టడానికి రక్తం అమ్ముకున్నారు. సీఎం జగన్ అమ్మ ఒడి, విద్యాదీవెన వంటి అనేక పథకాలు పెట్టి బీసీల బిడ్డలను చదివిస్తున్నారు. జగన్ పాలనలో మా బతుకులు మారాయి. జగన్మోహన్ రెడ్డి హయాంలో బీసీలను అన్ని రకాలుగా అభివృది చెందుతున్నారన్నారు.బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటు చరిత్రను తిరుగరాశారన్నారు.వైసిపి పార్టీ రెండు సంవత్సరాల క్రితం రాజ్యసభలో బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బి.సి బిల్లు పెట్టింది.గత 75 సంవత్సరాల భారత దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ కూడా పార్లమెంటులో బిల్లు పెట్టలేదు. బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ చట్ట సభలలో బి.సి.లకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ఓ.బి.సి.లకు కేంద్ర మంత్రి వర్గంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. మహిళా బిల్లులో బి.సి. మహిళలకు సబ్-కోటా కల్పించాలి. బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జణగ ణనలో కులగణన చేపట్టాలనేది తమ అజెండా అన్నారు. రాష్ట్రంలో బి సి నాయ కత్వం తయారు చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి, కులగణన చేపట్టిన వ్యక్తి జగన్ అన్నారు వైసిపి ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్,నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి,సన్నాల తిరుపతి రావు,షేక్ అసీఫ్, ,బీ సీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల.బేబీరాణి, జాతీయ బి సి సంక్షేమ సంఘం కన్వీనర్ జక్కా.శ్రీనివాస యాదవ్,ఆంధ్రప్రదేశ్ బి.సి. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు.వెంకట

టీడీపీ-జనసేన గెలుపే లక్ష్యం

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర అభివృద్ధి జరగాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా జనసేన, టిడిపి గెలుపే లక్ష్యం అని చిలకలపూడి పాపారావు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. గుంటూరు జిల్లా, రేపల్లె మండలం లంకెవానిదిబ్బ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు విజయం సాధించిన పాపారావు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులుగా అగ్నికుల క్షత్రియులలో బలమైన నాయకులుగా అవనిగడ్డ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల నుండి మంచి ఆదరణ పొందుతున్న చిలకలపూడి పాపారావు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి గత సంవత్సరం అక్టోబర్ 1 వ తేదిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీ తీర్థం తీసుకుని నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ జనసేన, టిడిపిల గెలుపే లక్ష్యంగా గుడ్‌మార్నింగ్ ప్రోగ్రామ్ నుండి గుడ్‌నైట్ ప్రోగ్రామ్ వరకు జనసేన ఆశయాలను, సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే లక్ష్యంగా పనిచేస్తున్నారు. సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడిగా సర్పంచ్‌ల సమస్యలపై డిల్లీ వేదికగా అనేక ఉద్యమాలు చేపట్టిన పాపారావు గత సంవత్సరం వారాహి యాత్రలో పవన్ కళ్యాణ్ అవనిగడ్డ విచ్చేసిన సమయంలో భారీ నుండి అతిభారీ ఫెక్లీలు ముద్రించి నియోజకవర్గ ప్రజల నుండి విశేష ఆదరణ పొంది ప్రజలను ఆకర్షించారు. 5 నెలల వ్యవధిలో నియోజకవర్గంలో గతంలో ఏ నాడు పొందని ఆదరణ పాపారావు సొంతం చేసుకున్నాడు. జనసేన పార్టీలో చేరిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బిసి నాయకులు నియోజకవర్గంలో అట్టడుగు వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ మీకు నేనున్నానంటూ జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తన సాయిశక్తుల కృషి చేస్తూ జనసేన పార్టీని బలంగా ప్రజల్లోనికి తీసుకువెళ్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో అట్లతద్ది పర్వదినాన్ని పురస్కరించుకుని నాగాయలంక మండలంలో భారీ ఎత్తున ఉయ్యాలలు ఏర్పాటు చేసి ప్రతి ముత్తైదువకు పసుపు, కుంకుమ, గాజులు, రవిక అందెలా ఏర్పాటు చేసి సఫలీకృతులైయ్యారు. అది మొదలుకుని ప్రజల అవసరాలకు అందుబాటులో ఉంటూ డిసెంబర్ నెలలో వచ్చిన వర్షాలకు తీర ప్రాంత గ్రామాల్లోని ఎరుకుల, యానాది కుటుంబాల వారికి దుస్తులు, దుప్పట్లు, రొట్టెలు పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. లంకెవానిదిబ్బ సర్పంచ్‌గా రెండు పర్యాయాలు గెలుపొందిన పాపారావు ఒక సారి పోటీ లేకుండా ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైయ్యారు. పాపారావు సేవలను గుర్తించి రాష్ట్రంలోని సర్పంచ్‌లు అందరూ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాపారావును ఎన్నుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా పాపారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన నాటి నుండి సర్పంచ్‌ల సమస్యలపై ఉద్యమాలు చేపడుతూ సమస్యల కోసం డిల్లీ వేదికగా అనేక ఉద్యమాలను పాపారావు చేపట్టారు. డిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను పంచాయితీ రాజ్ శాఖ అధికారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీలకు చెందాల్సిన నిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు వాడుకుంటుందని దీంతో పంచాయితీలు తీవ్ర దుస్థితికి చేరుకున్నాయని సర్పంచ్‌లు అంతా తీవ్ర మనోవేదనకు గురౌతున్నారని పలు మార్లు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్ళిన ఘనత పాపారావుకే దక్కింది. నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా నేనున్నానంటూ ప్రత్యక్షమై తమ శక్తివంచన లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జనసేన పార్టీ బలోపేతానికి నియోజకవర్గానికి వచ్చిన పాపారావు ఎక్కడ ఎవరిని మర్చిపోకుండా ప్రోటోకాల్ ప్రకారం నాయకులను, కార్యకర్తలను, సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో గతంలో అగ్నికుల క్షత్రియ సమాజిక వర్గానికి చెందిన సైకం అర్జునరావు ఎం.ఎల్.ఎ గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు. నేడు చిలకలపూడి పాపారావు అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గం నుండి ముందుకు వచ్చి జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ఆరు మండలాల్లోని ప్రజలకు దగ్గర అవుతూ గుడ్ మార్నింగ్ ప్రోగ్రామ్ ద్వారా పర్యటన చేసి ప్రజలతో మమేకమవుతున్నారు. నియోజకవర్గంలో సుమారు 80 వేల పై చిలుకు బిసి సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఉండగా ఎస్.సి., ఎస్.టి ఓటర్లు 40 వేలకు పైగా ఉండగా వీరిలో ముఖ్యంగా 40 వేల మంది అగ్నికుల క్షత్రియులే ఉన్నారు. పాపారావు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని అన్నా, బాబాయ్, తమ్ముడు అంటూ సోదర భావంగా కలుపుకుపోతూ ప్రజలవైపే ఉంటూ పార్టీకి విశేష సేవలందిస్తున్నారు.

రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొమ్మిశెట్టి

విశాలాంధ్ర-వీరులపాడు:మండలంలోని నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు బొమ్మిశెట్టి భాస్కంరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైయ్యారు. ఈయన గతంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పని చేశారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి భాస్కరరావు ఎమ్మెల్యే జగన్మోహనరావు, ఎంఎల్సీ అరుణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

అంకమ్మ తల్లి వెండి తాపడం కు రూ.10,120 విరాళం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపమ్మ అమ్మవారి దేవస్థానం లో వున్న శ్రీ అంకమ్మ తల్లి వెండి తాపడం కు యన్ టి ఆర్ జిల్లా తుళ్ళూరు మండలం నెక్కలు గ్రామ వాస్తవ్యులు కొమ్మినేని. శ్రీదీప్తి తండ్రి శ్రీనివాసరావు శ్రీ అంకమ్మ తల్లి వెండి తపడం కు రూ.10,120 లను విరాళంగా ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు కిశనివారం అందజేశారు.వారికి వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు .

7న మొవ్వ మండలంలో "ప్రజాగళం"

విశాలాంధ్ర-కూచిపూడి: పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారు . ఈనెల 7వ తేదీన "ప్రజా గళం"పేరిట నిర్వహించేఈ బహిరంగ సభకు అయ్యంకి అడ్డరోడ్డు సమీపంలోని రోడ్డు పక్కనే స్థలాన్ని శనివారం పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సభకు పదివేల మందికి పైగా కార్యకర్తలు అభిమానులు హాజరయ్యే రీతిలో స్థానిక నాయకులు కృషి సలపాలని హాజరైన జిల్లా నేతలు సూచించారు.కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బందరు పార్లమెంట్ మాజీ సభ్యులు కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి వర్ల కుమార్ రాజా, స్థానిక నాయకులతో కలిసి ఈ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో అధిక సంఖ్యలో చేరికలు ఉంటాయని వివరించారు.ఆ సమావేశంలో ప్రజల నుంచి వచ్చినవినతిపత్రాలను పరిశీలించి తాముఅధికారం చేపట్టినతర్వాత చంద్రబాబు నాయకత్వంలో పరిష్కరించగలమని హామీ ఇచ్చారు. ఈనెల 5వ తారీఖున మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో బీసీ డిక్లరేషన్, ఎస్సై డిక్లరేషన్లు ప్రకటించనున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు రాబోయే ఎన్నికలలో సమన్వయంతో పనిచేసి అధికారం కైవసం చేసుకోగలమని జోశ్యం చెప్పారు.

ఈ కార్యక్ర మంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నన్నపనేనివీరేంద్ర, పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, జిల్లా తెలుగు మహిళాఅధ్యక్షురాలుతలశిల స్వర్ణలత,మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, కార్యదర్శి వీరంకి తులసీదాసు, మండలంలోని పలు నాయకులు పాల్గొన్నారు.

9న దివ్యాంగుల మహాగర్జన సభ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో ఉన్న వికలాంగుల న్యాయమైన సమస్యల పరిష్కారించాలని వారికి న్యాయబద్దంగా అందవలసిన పథకాలు, సౌకర్యాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న ఛలో అమరావతి పేరుతో నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న గ్రౌండ్ లో వికలాంగుల మహాగర్జన నిర్వహించబోతున్నాం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్)గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నా సుబ్బయ్య యాదవ్ అధ్యక్షతన మహాగర్జన సభకు సంబంధించిన రౌండ్‌టెబుల్ సమావేశం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో వికలాంగులకు నెలకు రూ.3 వేలు ఇస్తున్న పెన్షన్ రూ. 6000 పెంచాలని డిమాండ్ చేశారు." ప్రతి ఒక్కరికి అంత్యోదయ కార్డు ఇచ్చి అంత్యయోధ్యాలు వచ్చే బియ్యంతో పాటు మొత్తం సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే చంద్రబాబు, జనసేన పవన్ కళ్యాణ్,బిజెపి,కాంగ్రెస్ పార్టీ వాళ్ళు కుడా మేనిఫెస్టోల్లో వికలాంగులకు సమస్యలు పరిష్కారానికి హామీలు ఇవ్వటంతో పాటు పెన్షన్‌ను రూ 6000 పెన్షన్ పెంచుతున్నామని పేర్కొన్నాలన్నారు.ఈ సమావేశంలో ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా,అద్దె రాంబాబు,లింగాల నరసింహులు,గాలి ముట్టి కిరణ్,యంగ్రాటి కోటేశ్వం రావు,గంటేడి సుజాత నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతగల నాయకుడు బచ్చుల అర్జునుడు

మాజీ మంత్రి, టీడీపీ పోలింగ్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర- మచిలీపట్నం టౌన్: తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి నిబద్ధతగా ఉన్న బచ్చుల అర్జునుడు నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని మాజీ మంత్రి, టిడిపి పోలింగ్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. అర్జునుడి ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం అర్జునుని చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో వాటిని ఎదుర్కొని మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్సీ గా ఆయన చేసిన సేవలు మరువలేనివిఅని, భౌతికంగామనమధ్య లేకపోయినా కార్యకర్తల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి బచ్చుల అర్జునుడుఅనికొనియాడారు. మాజీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ళనారాయణమాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్ గా పనిచేస్తున్న సమయంలో శానిటేషన్ విషయంలోకానీ, తాగునీటివిషయంలోకానీ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలోభాగంగాసొంత కులంనుంచివ్యతిరేకతవచ్చినా, రోడ్లపైపశు సంచారంలేకుండాచేసిన ఘనతబచ్చులఅర్జునుడుకు చెందుతుందని, నేటి దృతరాష్ట్ర పాలనలోపశుసంచారంఎక్కువ కావడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడిప్రాణాలు కోల్పోతుంటే ఆనాటి బచ్చుల అర్జునుడి త్యాగనిరతి గుర్తుకు వస్తుందని అన్నారు. తెలుగుదేశం నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు ఇలియాస్ భాష, ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు, బచ్చులబోస్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

8 నుండి మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 8 వ తేది శుక్రవారం మహా శివరాత్రి మహోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి వార్షిక మహా శివరాత్రి శోభాకృత నామ సంవత్సరం మాఘ బహుళ త్రయోదశి శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునీల్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ఎస్.ఐ రమేష్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సైకం లక్ష్మణరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వై శ్రీనివాసరావులతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాప్‌ల సామర్థ్యం పెంచాలి: డీటీఎఫ్

విశాలాంధ్ర-పెదపారుపూడి: యాప్ ల సామర్థ్యం పెంచాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే నరహరి, ప్రధాన కార్యదర్శి రమణయ్యలు ఒక ప్రకటనలో కోరినట్లు డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వరుణ కుమార్ మాట్లాడుతూ సిమ్స్ యాప్ ద్వారా స్వీకరించే ఉపాధ్యాయుల హాజరు సర్వర్ సామర్థ్యం సరిపోనందున రాష్ట్రంలోని రిమోట్ ప్రాంతాలలో ఉపాధ్యాయులు తమ హాజరును నమోదు చేయడానికి ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే యాప్ ల ద్వారా పాఠశాలలో రోజువారి కార్యకలాపాల విషయంలో కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున సిమ్స్ యాప్ తో పాటు మిగిలిన అన్ని యాప్ ల సామర్థ్యం పెంచాలని మార్కుల నమోదుకు సంబంధించి సిఎస్ఈ సర్వర్ కూడా చాలా నెమ్మదిగా ఉంటున్నందున ఎక్కువ సమయాన్ని ఉపాధ్యాయులు కేటాయించవలసి వస్తున్నది. కావున అన్ని యాప్ ల సామర్థ్యాన్ని పెంచవలసినదిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగిందని రావెళ్ల తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర- కూచిపూడి పామర్రులో శుక్రవారం నిర్వహించిన జగనన్న విద్యా కానుక కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కి పలువురు దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు కలసి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దీనితో స్పందించిన ముఖ్యమంత్రి బాధితులైన18 మందికి ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆ18 మందిలో పామర్రు నియోజకవర్గంలోని ఏడుగురితోపాటు రాష్ట్రంలోని కృష్ణా, ఎన్టీఆర్, ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాలలోని పలు ప్రాంతాలకు చెందిన మరి కొంతమందికిఈ సహాయాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు, పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, భద్ర శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక రాము, సీఈఓ వీర్ల జ్యోతిబాసు, ఉయ్యూరు ఆర్డిఓ దాసిరాజు తదితరులు అందజేశారు. వీరిలో పామర్రు నియోజకవర్గంలోనికూచిపూడికి చెందిన వై.శ్యామ్.కు లక్ష రూపాయలు చెక్, పెదపూడికి చెందిన పి సురేష్ బాబు రెండు లక్షలు, చినముత్తేవికి చెందిన జి .పండు బాబు లక్ష రూపాయలు చెక్కు, పెదపారుపూడి గ్రామం (అచ్చంపేట) లో కె.ఇస్టేర్.రాణి 2 లక్షల రూపాయలు, కొమరవోలు గ్రామానికి చెందిన కే దుర్గాప్రసాద్ రెండు లక్షలు, కనకవల్లిగ్రామానికి చెందిన ఎం లోకేష్ 3 లక్షల రూపాయలు, కనుమూరుకుచెందిన కే మౌనికలక్ష రూపాయలు చెక్కుఅందు కొన్న వారిలో ఉన్నారు.

ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన నాయకులు పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసును అవనిగడ్డ, చల్లపల్లి మండలాలకు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ నివాసంలో కలిసి మద్దతు తెలిపారు. శనివారం విక్కుర్తి శ్రీనివాస్‌ను వీరమహిళలు, జనసైనికులు మర్యాదపూర్వకంగా కలువగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని విక్కుర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం టౌన్. మానవాళి మనుగడకు ముప్పు తెస్తున్న పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని కృష్ణాజిల్లా డి.ఎం. హెచ్. ఓ గీతాబాయి అన్నారు. మార్చి మూడో తేదీ పోలియో ఆదివారం కావడంతో శనివారం నిర్వహించిన పోలియో నిర్మూలన ర్యాలీకి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని గడగడలాడించిన పోలియో, నేటి సమాజం ముందు జాగ్రత్త చర్యలతో కనుమరుగవుతూ వస్తుందని, భవిష్యత్తులో పోలి యో అనేది పూర్తిగా అంతరించాలంటే నేటి యువత దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, దీనిలో భాగంగా నేడు జరుగుతున్న పోలియో రహిత సమాజ ర్యాలీని జయప్రదం చేయాలి అన్నారు. సామా జిక కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీ, "నిండు జీవితానికి రెండే రెండు చుక్కలు" అన్న నినాదంతో డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద నుండి బయలుదేరి జిల్లా కోర్టు సెంటర్ వరకు జరిగింది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఉయ్యూరు మెయిన్ బ్రాంచ్ , కృష్ణా జిల్లా-521165, ఫోన్ నం.: 7670939955

స్వాధీనం చేసుకున్న కారు ఇ-వేలం

ఈ కింద ప్రస్తావించిన మా రుణగ్రహీతల యొక్క కార్లను "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా", "ఏమున్నది అది" మరియు "అక్కడ ఉన్నది ఏదైనా" ప్రాతిపదికపై ఇ-వేలం వేసేందుకు ఇ-కొటేషన్లు కోరబడినవి. రుణగ్రహీతలు వాయిదాలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు కార్లను స్వాధీనంలోకి తీసుకున్నది. వీటిని తేది.11/03/2024 న ఆన్‌లైన్‌లో వేలం వేయుచున్నది.

వ సం.	రుణగ్రహీత పేరు, ఎ/సి నం. & బ్రాంచ్ పేరు	కార్లు, రిజిస్టర్ నం.లు/మోడల్/ తిరిగిన కి.మీ.ల వివరములు	రిజర్వు ధర & ఇఎండి	వేలం సమయం	కారు వివరాల కొరకు సంప్రదించు నం.లు
1	శ్రీ వంగూరు శ్రీనివాసరావు ఎ/సి నం.37437345049 బ్రాంచ్: ఉయ్యూరు	MARUTHI VITARA BREZZA VDI AP16DD6296	రూ.4,20,000/- & రూ.42,000/-	ఉ.11.30 గం. నుండి మ.12.00 గం.	9949985579 హస్విత మేనేజ్‌మెంట్ సర్వీసెస్

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే పద్ధతి" పై "ఆన్‌లైన్" ద్వారా నిర్వహించబడును. బ్యాంకు అమోదిత సర్వీసు ప్రొవైడర్ ఎం/ఎస్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ధరణి కృష్ణ (9848182222) ద్వారా వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com లో వేలం నిర్వహించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ https://www.bankeauctions.com లో లభిస్తాయి. (2) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు చర ఆస్తులపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే ఉద్దేశిత బిడ్డర్లు తాకట్టు రుణభారాలు, వేలం వేయబడే చర ఆస్తి/లపై మరియు చర ఆస్తిపై ప్రభావం చూపించే క్లెయిములు/హక్కులు/బకాయిలకు సంబంధించి, తమ బిడ్‌ల దాఖలుకు ముందు స్వంత విచారణలను జరుపుకోవాలి. ఇ-వేలం ప్రకటనలో బ్యాంకు యొక్క ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం ఉండదు, ఉంటుందని భావించరాదు.ఏదేని థర్డ్ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవిధంగానూ బాధ్యులు కారు. (3) రిజర్వు ధరలో 10% ఇఎండిని "స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉయ్యూరు బ్రాంచ్, కృష్ణా జిల్లా" పేరిట 07.03.2024 సా. 04.00 గం.ల కన్నా ముందుగా డీడీ (డిమాండ్ డ్రాఫ్ట్) ద్వారా మాత్రమే చెల్లించవలెను.విజయవంతమైన బిడ్డర్ మిగులా సొమ్మును అదే రోజున వేలం తరువాత వెంటనే చెల్లించవలెను. లేని యెడల అప్పటికే చెల్లించిన ఇఎండి మొత్తాన్ని కోల్పోవాల్సి వస్తుంది. చర ఆస్తికి తిరిగి వేలం నిర్వహించే స్వేచ్ఛ బ్యాంకు కలిగియున్నది. (4) బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలు/షరతులకు లోబడి విక్రయం నిర్వహించబడుతుంది. (5) కారణాలు తెలుపకుండానే ఏదైనా/అన్ని ఆఫర్లను ఆమోదించే లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు కలిగియున్నది. (6) విజయవంతమైన బిడ్డర్ పేరు మీద వాహనాన్ని బదిలీ చేయడానికి అవసరమైన అన్ని పత్రాలు బ్యాంక్ ద్వారా ఇవ్వబడతాయి. (7) వాహనములు 06.03.2024 ప్రదర్శనకు ఉంచబడతాయి. (8) రిజర్వు ధర రూ.5,00,000/- వరకు బిడ్ పెంపుదల రూ.2000/- & రిజర్వు ధర రూ.5,00,000 లకు పైన 5000/-లుగా ఉండును. (9) పార్కింగ్ చార్జీలు విజయవంతమైన బిడ్డరు మాత్రమే చెల్లించవలెను. (10) వేలం సమయం ప్రతిసారీ 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో అరగంట పాటు ఉండును. (11) వేలంలో పాల్గొనుటకు బిడ్/కెవైసి డాక్యుమెంట్లు/ఇఎండి చెల్లింపు ధ్రువీకరణ మొదలైనవి సమర్పించుటకు/అప్‌లోడింగ్ చేయుటకు తేదీ & సమయం : 07/03/2024, సా.4.00 గం.లకు ముందుగా.

తేదీ : 02-03-2024, ప్రదేశము : ఉయ్యూరు సం/- బ్రాంచ్ మేనేజర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోలియో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జాతీయ పోలియో వ్యాక్సినేషన్ డే సందర్భంగా స్థానిక కొత్త రాజరాజేశ్వరిపేటలో పోలియో అవగాహన ర్యాలీ స్థానిక కేర్ అండ్ షేర్ విద్యార్థినీ, విద్యార్థులతో విజయవాడ రోటరీక్లబ్ ఆఫ్ శ్రీదుర్గ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గ రోటరీ క్లబ్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాస్, రవిశంకర్, రమేష్నాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

వాలంటీర్ పోస్టులు భర్తీ!

విశాలాంధ్ర -మచిలీపట్నం టౌన్: మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు సంబంధించి సుమారు 10 మందికి గాను ఈ రోజు ఉదయం 11 గం లకు నగర పాలక సంస్థ నందు అపోయింట్మెంట్ ఆర్డర్స్ అందచేసిన నగర మేయర్ శ్రీమతి చిటికిన వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయర్ శీలం భారతి. ఈ కార్యక్రమంలో 9 వ డివిజన్ కార్పొరేటర్ రాసంశెట్టి వాణి శ్రీ ,కో ఆప్షన్ సభ్యులు బేతపూడి రవి,22 వ డివిజన్ కార్పొరేటర్ యకసిరి వెంకటేశ్వరరావు,38 వ డివిజన్ ఇంచార్జ్ గుప్తా,మాజీ కౌన్సిలర్ దనికొండ శ్రీనివాసరావుపాల్గొన్నారు.

బీసీల ద్రోహి జగన్

విశాలాంధ్ర- నందిగామ: శనివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ శ్రీమతి తంగిరాల సౌమ్య కార్యాలయం నందు ఈ నెల 5 వ తారీఖు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా బహిరంగ ప్రదేశంలో నారా చంద్రబాబునాయుడు జయ హొ బీసీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలనీ కోరుతూ రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ/మండల స్థాయి తెదేపా బీసీ సెల్ నేతలతో సమావేశం నిర్వహించి న తెలుగు దేశం జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య. అనంతరం నందిగామ ఆర్డీవోకి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సామాజిక వర్గ ప్రజానీకానికి బీసీ కార్పొరేషన్ ద్వారా రావలసిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగినది. తెలుగుదేశం పార్టీ బీసీల పుట్టినిల్లు.బడుగు బలహీన వర్గాలను ఆదరించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.రూ 75,760 కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన బీసి ద్రోహి జగన్ రెడ్డి.ఆదరణ లాంటి 30 పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారు.రిజర్వేషన్లు 34 నుండి 24శాతం తగ్గించి బీసీలకు 16,800 రాజ్యాంగ బద్ధ పదవులు దూరం చేసిన గుడ్డి ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం.ఈ నాలుగున్నర ఏళ్లలో 70వేలకు పైగా బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగా లను భర్తీ చేయలేదు.బీసీల హక్కులను కాలరాసి న పార్టీ వైఎస్సార్ పార్టీ,మరలా బడుగు బలహీన వర్గాల జీవితాల అభ్యున్నతికై మన చంద్రన్న రావాలి.

పోలియో నిర్మూలనకు సహకరించండి

డాక్టర్ బీవీఆర్ సందీప్

విశాలాంధ్ర-పెదపారుపూడి: పోలియో నిర్మూలనకు చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలని వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ బి వి ఆర్ సందీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మండలంలోని వెంట్రప్రగడ గ్రామ పురవీధులలో పోలియో నిర్మూలనపై అవగాహన ర్యాలీ తన సిబ్బందితో శనివారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం పీ హెచ్ సి పరిధిలోని 17 పోలియో భూతులలో అలాగే స్థానిక బస్టాండ్ ఆవరణలో, స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో 0 నుండి 5 సంవత్సరముల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నందున చిన్నారుల తల్లి దండ్రులు దగ్గర్లోని బూతులకు వెళ్లి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డాక్టర్ ఏ దివ్యకృష్ణ సిబ్బంది పద్మలత, రాజేశ్వరిదేవి, నగేష్, సుగుణమ్మ, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

చట్టలపై అవగాహన ఉండాలి

- సీడీపీఓ సముద్రవేణి

విశాలాంధ్ర- బంటుమిల్లి : మహిళపై వివక్షత చుపుతున్న సమాజంపై పోరాటం చేసేందుకు మహిళలు చట్టలపై అవగహన కలిగివుండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ బంటుమిల్లి ప్రాజెక్ట్ అధికారిణి సముద్రవేణి అన్నారు .ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం దగ్గరలోవున్న అంగన్వాడి కేంద్రం నందు శనివారం మహిళలకు చెందిన చట్టలపై మహిళామణులకు ఐసీడీఎస్ అధికారిణి సముద్రవేణి అవగహన కల్పించరు .ఈ సందర్బంగా ఆమె మాట్లడుతూ మహిళపై హింస ,వివక్షతను రూపుమాపుటకై ప్రతి ఒక్క మహిళ చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు .ఎక్కడ కుడా బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు ఆడపిల్లను రక్షించుకుందాం ,అడపిల్లను చదివించుకుందామన్నారు .మహిళపై హింసలేని సమాజాన్ని నిర్మించుకుందామన్నారు . ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అర్ నాగలక్ష్మీ ,అంగన్వాడి కార్యకర్త రాధా ,పలువురు మహిళలు పాల్గోన్నారు.

టీడీపీకి సైనికుడిలాగా పని చేసిన అర్జునుడు

- యార్లగడ్డ వెంకట్రావ్

విశాలాంధ్ర- గన్నవరం: తెలుగుదేశం పార్టీకి, బచ్చుల అర్జునుడు లేని లోటు తీర్చలేనిదని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు.. అర్జునుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునుడు చిత్రపటానికి వెంకట్రావ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బి కే ర్ వృద్ధ ఆశ్రమంలో వృద్దులకు మరియు అనాథ పిల్లలకు పళ్ళు అందచేసారు యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కమిట్మెంట్ తో పనిచేసిన నాయకుడు బచ్చుల అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు గన్నవరం టీడీపీ ప్రధాన కార్యదర్శి దొంతు చిన్న, మండల పార్టీ అధ్యక్షుడు జస్తి వెంకటేశ్వరావు, మోదుగుముడి సత్యనారాయణ, దయాల రాజేశ్వరావు,గొడ్డళ్ళా చినరామరావు, గుజ్జర్లపూడి బాబురావు, చిరుమామిళ్ల సూర్యం, కొండేటి వెంకటేశ్వరావు, కొండేటి కొండ, సుహాకర్, సర్నాల బాలాజీ, మేదే పల్లి రమా గూడపాటి తులసిమోహన్,జాస్తి ఫణి, కొమ్మరాజు సుధీర్,, మండవ రమ్య, పుట్ట సురేష్,మండవ లక్ష్మి, చిక్కవరపు నాగమణి, కంభంపాటి లక్ష్మి, యనమండల సతీష్, బస్సే సరిత, రాధికా, మల్లేశ్వరి, పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

15 లోపు లబ్ధిదారులకు టిడ్కో గృహాలు ఇవ్వాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-వత్సవాయి : ఈనెల 15వ తేదీ లోపు అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలను వెంటనే ఇవ్వాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన గృహప్రవేశాలు చేయిస్తామని ఎన్టీఆర్ జిల్లా సీపీఐ కార్య దర్శి దోనేపూడి శంకర్ అన్నారు... శని వారం నాడు జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్లో గల టిడ్కో గృహాలను సీపీఐ బృందంతో ఆయన పరి శీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేటలో 3400 టిడ్కో గృహాలు ప్రారంభోత్సవాలకు నోచుకోక చకోర పక్షులు లాగా ఎదురు చూస్తు న్నాయని... కొండ రాళ్లు బండరాళ్లు మధ్యలో కనీస వసతులు కూడా ల కుండా ఎన్నికల తరుణంలో అది చేస్తాం ఇది చేస్తామని ప్రజలను ఆకర్షించు కోవడానికి మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని...గుడివాడ, మంగళగిరి ప్రాంతాలలో గృహాల పంపిణీ ఎప్పుడో జరిగిపోయిందని జగ్గయ్యపేట ఏం పాపం చేసిందని? ఆయన ప్ర శ్నించారు ఎన్నికల స్టంట్ నేపథ్యంలో ప్రజలను ఆశపెట్టి ఓట్లను లాక్కునే దిశగా అధికార ప్రభుత్వం అడుగు లేస్తున్నప్పటికీ అవినీతిని ప్రజలకు జరిగే నష్టాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల వైపు నిలబడి పోరాటం చేస్తుందని అన్నారు. ఎన్నిసార్లు పరిశీలిస్తారులి లిజూనేబోయిన శ్రీనివాసరావులి గత ఐదు సంవత్సరాల కాలం నుండి టిడ్కో గృహాలను అప్పుడు ఇస్తాం ఇప్పుడు ఇస్తామని కాలయాపన చేస్తూ ఎన్నికలు రానున్న తరుణంలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని ఇప్పుడు ప్రజలకు పంచుతామని మభ్య పెట్టడం స్థానిక శాసనసభ్యునికి పరిపా టిగా మారిందని ధ్వజమెత్తారు ఈనెల 15వ తేదీన మౌలిక వసతులు కలిగిన గృహాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గృహప్రవేశాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బారావు, జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు లంక గోవిందరాజులు విజయవాడ నగర సీపీఐ నాయకులు తాడిపైడయ్య, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీఏఐటీయూసీ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, మా శెట్టి రమేష్, మెటికల శ్రీనివాసరావు, యూత్ సంఘం నాయకులు భాను కర్ల జోజి జానీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నిలకంఠం శివప్రసాద్ తదితర పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

రెండు పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని అరికడదాం

- పిల్లలకు పోలియో చుక్కలు వేయించే భాధ్యత తల్లిదండ్రులదే
- జిల్లాలో 2.48 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు
- వ్యాక్సినేషన్ కోసం 1,008 కేంద్రాలు ఏర్పాటు

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కేవలం రెండే రెండు పోలియో చుక్కలుతో అంగవైకల్యాన్ని అరికట్టవచ్చని అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్ళ వయస్సులోపు చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ఈనెల 3, 4, 5 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 2,48,00 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేచనున్నట్లు తెలిపారు. జిల్లాలో 3 రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం సందర్భంగా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ భాగ్యలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో మహమ్మారిని సమూలంగా రూపు మాపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు మంచి సత్ఫలితా లనిస్తున్నారు. ప్రస్తుతం పోలియో కేసులు నమోదు కానప్పటికి పోలియో చుక్కలు వేయడం కొనసాగించి పోలియో బారిన పడకుండా రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 1,008 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మొబైల్ వాహనాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 4,244 మంది వ్యాక్సినేటర్లును నియమించ టంతో పాటు 3 ,11 460 డోసులు సిద్ధం చేశామన్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయటంలో వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని తద్వారా వారి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగేందుకు సహకరించాలని కోరారు. కమీషనర్ మాట్లాడుతూ ఆదివారం ఎంపిక చేసిన కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారని, సోమ, మంగళ వారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు అందిస్తారని తెలిపారు. వైద్యులు, సూపర్ వైజర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. నగరంలో సుమారు 1లక్ష 50 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తొలుత పోలియో బారిన పడి అంగవై కల్యాంతో బాలిక పడే ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు విజయవాడ విమ్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు ప్రదర్శించిన వీధి నాటిక ఆహుతులను ఆకట్టుకుంది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డా.సమరం, డీఎంహెచ్‌వో డా.సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.అమృత, టీబీ కంట్రోల్ అధికారి డా.ఉషా రాణి, డీడీఎంహెచ్‌వో డా.ఇందుమతి, జిల్లా మలేరియా అధికారి డా.మోతీబాబు, డీపీఎంవో డా.నవీన్, అప్నా అధ్యక్షులు డా.హనుమయ్య, ఐడీసీసీ పీడీ ఉమాదేవి, చైల్డ్‌లైన్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తా: ఉప్పాల

విశాలాంధ్ర-కృత్తివెన్ను: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పర్యటిస్తున్న పెడన వైసీపీ ఇన్చార్జ్ ఉప్పాల రాముకు చినపాండ్రాక గ్రామం సమస్యలతో స్వాగతం పలికింది. శనివారం ఆయన జడ్పీ చైర్మన్ ఉప్పాల హారికతో కలిసి చినపాండ్రాక గ్రామంలో ప్రజాదీవెన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభు త్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజ లకు వివరించారు. గ్రామంలో దీర్ఘ కాలంగా తాగునీటి సమస్యతో బాధపడు తున్నామని గ్రామస్తులు నాయకులు ముందు మొరపెట్టుకున్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించమని గత నాయ కులకు ఎంత వేడుకున్నా ఫలితం లేదని వాపోయారు. అలాగే గ్రామంలో ఒకే స్థలాన్ని ఇద్దరికీ ఇళ్ళపట్టాలు మంజూరు చేయడంతో వివాదాలు నెలకొన్నాయని వివరించారు. తక్షణం స్పందించిన రాము స్థానిక తహశీల్దార్ కు ఫోన్ చేసి సమస్యను తక్షణం పరిష్క రించాలని సూచించారు. అలాగే మల్లేశ్వరం వాటర్ స్కీం ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు ఒక్కొక్క ఫిల్టర్ పెట్టకు ఎనిమిది లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులను మంజూరు చేశామని తెలిపారు. మరో నాలుగు రోజులలో గ్రామంలో త్రాగునీటి సమస్య తీరుస్తానని హామీ ఇచ్చారు. మరొకసారి వైయస్ జగన్మో హన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి, ఆర్టీసీ చైర్మన్ పిన్నింటి మహేష్, వైసీపీ కన్వీనర్ వైదాని వెంకటరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కూనసాని లక్ష్మోజి, రేవు నరసింహారావు, పట్టపు నాని, పట్టపు నాగేశ్వరావు, జల్లా భూపతి పాల్గొన్నారు.

విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకోవాలి

- హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సెక్రటరీ డాక్టర్ మామిడి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వియజయవాడ: విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలని, సైన్స్ పట్ల అవగాహన సరైన దృక్పథాన్ని ఏర్పరచుకుంటే భవిష్యత్తులో మంచి మంచి ఫలితాలు సాధిస్తారని హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సెక్రటరీ డాక్టర్ మామిడి శ్రీనివాసరావు అన్నారు. స్థాని క త్యనారాయణపురంలోని ఏకేటీపీఎం ఉన్నత పాఠశాలలో శనివారం హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంపై పట్టు సాధించటం ద్వారా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఉంటారని చెప్పారు. శ్రద్ధగా చదువుకొని జీవితా నికి సరైన బాటను ఎంచుకోవాలని సూచించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశమే అనేక దేశాలకు శాస్త్ర విజ్ఞానాన్ని అందించిందని, జీరోను కనుగొంది భారతీయులని, మొట్ట మొదట వైద్యశాస్త్రం ప్రపంచానికి అందించిన ఘనత మన భారతీయులకే ఉన్నదని చెప్పారు. జీవశాస్త్ర ఉపాధ్యాయులు శివ మాట్లా డుతూ అన్ని విషయాలు నేర్చుకొని వది లేయడమే కాకుండా వాటిని మన జీవి తానికి అనువదించుకొని మన అనుదిన జీవితానికి అనువదించుకొని భవిష్యత్తు లో మంచి స్థితిలోకి రావాలని విద్యా ర్థులకు సూచనలు ఇచ్చారు. సైన్సు దేని పురస్కరించుకుని ఇటీవల పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వ హించారు. దానికి అనుగుణంగా జూని యర్స్ కు, సీనియర్స్‌కు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం వంటి పోటీల్లో పాల్గొన్న దాదాపు 90 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం, బహు మతు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు , సుబ్బలక్ష్మి , భరత లక్ష్మి చలపతిరావు పాల్గొన్నారు.

ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్

అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్థిరమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్ రేషియో ట్రాక్ రికార్డ్‌ను కలిగి ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం ప్రారంభ తొమ్మిది నెలలకు చెప్పుకోదగ్గ రీతిలో 98.6 శాతం క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉంది. ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ యొక్క క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.10 శాతం, రెండో త్రైమాసికంలో 98.14 శాతం, మూడో త్రైమాసికంలో నిష్పత్తి 98.52 శాతంగా ఉంది. ముఖ్యంగా, అన్ని సంబంధిత డాక్యుమెంట్‌లను సమర్పించిన తర్వాత డిసెంబర్ 2023తో ముగిసిన తొమ్మిది నెలల పాటు పరిశోధించని క్లెయిమ్‌ల సగటు క్లెయిమ్ సెటిల్‌మెంట్ టర్నరౌండ్ సమయం 1.3 రోజులు మాత్రమే. 'క్లెయిమ్ ఫర్ ష్యూర్' సర్వీస్ ఇనిషియేటివ్‌ని కూడా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ కలిగి ఉంది.

కొత్త రికార్డులను సృష్టించిన ఎన్ఎస్ఈ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాలో వినూత్నమైన నమోదిత పెట్టుబడిదారుల సంఖ్య 9 కోట్లను అధిగమించింది. ఎక్స్ఛేంజ్‌లో నమోదైన మొత్తం క్లయింట్ కోడ్‌ల సంఖ్య 16.9 కోట్లు దాటింది. ఎన్ఎస్ఈలో ప్రత్యేక పెట్టుబడిదారు రిజిస్ట్రేషన్లు గత కొన్ని సంవత్సరాలుగా వేగవంతమైన ధోరణిని చూశాయి. 6 నుండి 7 కోట్ల ప్రత్యేక పెట్టుబడిదారులు పెర గడానికి తొమ్మిది నెలల సమయం పట్టగా, ఎనిమిది నెలల్లో కోటి పెట్టుబడిదారులు వచ్చారు. 8 నుండి 9 కోట్లకు కేవలం ఐదు నెలలు మాత్రమే తీసుకున్నారు. ఇన్వెస్టర్ బేస్ గత ఐదేళ్లలో మూడు రెట్లు కంటే ఎక్కువ పెరిగింది. ఫిబ్రవరి 2024తో ముగిసే గత ఐదేళ్ల కాలంలో వార్షిక రాబడి నిఫ్టీ 50, నిఫ్టీ 500కి వరుసగా 15.3 శాతం, 17.5 శాతంగా ఉంది.

విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు ఏపిఎస్‌సిహెచ్‌ఈ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ.) వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె. రామ మోహన రావు స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ కు నేటి ఉదయం విచ్చేసి యువత సాధికారత సాధించుటకు ఉన్నత విద్యలో వచ్చిన సంస్కరణలు(రిఫార్మ్స్ ఇన్ హైయర్ ఎడ్యుకేషన్ - అన్లీషింగ్ యూత్ ఎంపవర్మెంట్) అను అంశముపై విద్యార్థి భవిష్యత్తు అంతర్గత విషయాల పై ప్రసంగించారు. విషయ కేంద్రీకృత అభ్యాసము విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు పరమపద సోపానమని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యను మార్పు చేసి విశ్లేషణాత్మక నైపుణ్యాలు, వ్యవస్థాపకత మరియు సంఘసేవ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు.అలాగే నాణ్యమైన విద్యకు భరోసాగా నిలిచేందుకు ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ. క్వాలిటీ ఏస్యూరెన్స్ సెల్ చేస్తున్న కృషిని, అభివృద్ధిని, పొందిన ఫలితాలను విద్యార్థులకు తెలియజేసి వారిలో చైతన్యాన్ని, ఉత్సాహాన్ని నింపారు. విద్య, ప్రశిక్షణ పొందుట (ఇంటర్న్‌షిప్), నైపుణ్య ధృవీకరణ, నైపుణ్య సహాయం వంటి విషయాలతో విద్యార్థి కేంద్రీకృత అభ్యాసము జరగాలనీ తద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చునని ప్రొఫెసర్ కె. రామ మోహన రావు కీలకోపన్యాసం చేశారు. అందుకొరకు ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ. ఉపాధి అంచనా (ఎంప్లాయబిలిటీ ఎసెస్మెంట్) పోర్టల్ apache.blackbucks.me అందుబాటులో ఉందని గుర్తుచేశారు. ఉన్నత విద్యను అభ్యసించే ప్రతీ విద్యార్థి ఈ పోర్టల్ లో తమ పేరు నమోదు చేసుకోవాలనీ, ఇప్పటికే దాదాపు 11,838 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా అందులో 11,150 మంది విద్యార్థులు మొదటి మెట్టును చేసుకున్నారన్నారు. విద్యార్థులకు తమ ఉపాధి నైపుణ్యాలను, ఉపాధి స్థానాలను మెరుగు పరచుకోవడానికి సహాయం చేయడమే లక్ష్యంగా ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ. క్వాలిటీ ఏస్యూరెన్స్ సెల్ పనిచేస్తుందని తెలిపారు. అంతేకాకుండా నమోదు చేసుకున్న విద్యార్థులకు నైపుణ్య స్థాయి పరీక్షలను నిర్వహించి బలాలు-బలహీనతనలను తెలియపరచి తద్వారా అభివృద్ధికి కావలసిన తర్ఫీదు ను అందించి, తగిన కంపెనీలకు సిఫార్సు చేయడం వంటి కార్యక్రమాల శ్రేణిని పాటిస్తున్నట్లు తెలిపారు. పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా నమోదు ప్రక్రియను, అనుసరిస్తున్న విధానాలను విద్యార్థులకు ప్రొఫెసర్ కె. రామ మోహన రావు హృద్యంగా వివరించారు. విద్యార్థులకు సంబంధించిన దత్తాంశాన్ని (డేటాను) మరియు వారి ఉపాధి స్థితిగతులను విశ్వవిద్యాలయాలు, జిల్లాల, ఇతరత్రాల వారీగా అర్థంచేసుకోవడానికి వీలుగా డాష్ బోర్డు ను ఏ.పి.ఎస్.సి.హెచ్.ఈ. నిర్వహిస్తుందన్నారు. నెలవారీ ఉపాధి పరీక్షలు, యాప్షీ లెర్నింగ్ పాత్, ఉపాధి అవకాశాలు, యాప్షీ మాక్ ప్రశ్నా పత్రాలు, అతి సులభంగా రిస్యూమేను నాలుగు విధానాల్లో తయారు చెసుకోవడం వంటి విషయాలు ఇందులో భాగమేనని ఆయన అన్నారు. యాప్షీ టూల్ కిట్ మరియు కెరీయర్ టూల్ కిట్ లను క్షుణ్ణంగా వివరిస్తూ, సెమిస్టర్ యాక్షన్ ప్లాన్, కమ్యూనికేషన్ స్కిల్స్, రెస్యూమె తో కెరీయర్ అవకాశాలు, ఇంటర్వ్యూ ప్రిపరేషన్ వంటి తదితర అంశాలను ప్రస్తావించారు. మరిన్ని వివరాలకు URL - https://apschelms.e-pragati.in చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, పి.జి.సి.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఆర్.వి. ప్రసాద్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్ర బాబు, వివిధ విభాగాధిపతులు, మెంటర్స్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

- 34,624 మంది విద్యార్థులు హాజరు

- కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్లుతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని, ద్వితీయ సంవత్సరం తొలిరోజు పరీక్షకు 99 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణను కలెక్టర్ శనివారం పరిశీలించారు. స్థానిక లబ్బీపేటలోని ఫ్రిడ్జి కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2వ సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 35,068 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 34,624 మంది విద్యార్థులు హాజరయ్యారని, 444 మంది గైరుహాజరయినట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 824 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 776 మంది హాజరయ్యారని, 48 మంది గైరుహాజరయ్యారన్నారు. ద్వితీయ ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షలను పారదర్శకంగా ప్రశాంత వాతావారణంలో నిర్వహించేందుకు 5 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 35 సిట్టింగ్ స్క్వాడ్ పరీక్షలను పరిశీలిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రతి పరీక్షా కేంద్రం గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగు నీరు వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్ష హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు.

కొండ ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు

- నగర మేయర్ భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కొండ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ భాగ్యలక్ష్మి తెలిపారు. 46వ డివిజన్ ఎస్‌ఓ బ్రాహ్మణ వీధిలో రిటైనింగ్ వాల్‌కు మేయర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో వారి యోగక్షేమాలే ప్రధాన లక్ష్యంగా భావిస్తూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. కొండపైన ఉన్న చిట్టచివరి ప్రదేశమైనా ఖచ్చితంగా అభివృద్ధి జరుగుతుందని, నిత్యం ప్రజావసరాలు తెలుసుకుంటూ అభివృద్ధి బాటలో ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజల అందుబాటులోకి తీసుకు వస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: సూర్యారావుపేట సెక్షన్, సీతారామపురం సబ్ స్టేషన్, 11కేవీ గీతామందిర్ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు నిర్వహణ నిమిత్తం ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు : చుట్టుగుంట రైవస్ కాలువగట్టు, సీతారామపురం కాలువ గట్టు , లాల్ బహదూర్ శాస్త్రి వీధి, ఓల్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్ రోడ్, కాకానినగర్, గీతామందిర్ రోడ్, మేదర బజారు, కోటిలింగాలవారివీధి, నెహ్రూ స్ట్రీట్, చాపరాల వారి వీధి, ఐనవోలు వారి వీధి, రామా కార్పొరేషన్ ఏరియా, శాతవాహన కాలేజీ వెనుకవైపు, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ఏరియా లలో విద్యుత్ సరఫరా నిలిపివేయటం జరుగుతుందని పేర్కొన్నారు. ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇగ్నోతో విద్యార్థులు ఉన్నత విద్య

-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఉన్నత విద్యావంతులు కావాలని కోరుకునే ప్రతి విద్యా ర్థులకూ ఇగ్నో చేరువలో ఉంటుందని అలాంటి అవకాశాలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఇగ్నో లో ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్రానికి సంబంధించి అమరావతి పరిధి లోని రాయపూడి లో జరుగుతున్న శాశ్వత భవన నిర్మాణాలను శనివారం స్వయంగా ఇగ్నో, కేంద్ర ప్రజా పనుల శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ పల్నాడు, బాపట్ల, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాలలో త్వరలో నూతన అధ్యయన కేంద్రాలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే విజయవాడ ప్రాంతీయ కేంద్రం పరిధిలో మరిన్ని కొత్త కోర్సులను ఆయ అధ్యయన కేంద్రాలలో ప్రవేశ పెట్టనున్నట్లు, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసేందుకు దూరవిద్యతో పాటు ఆన్ లైన్ కోర్సులను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ దోనేపూడి రామాంజనేయ శర్మ తో పాటు డాక్టర్ సుమలత, ప్రసాద్ బాబు, బాల చందర్, ఉదయ కుమార్ పాల్గొన్నారు.

ఇండియన్ స్టాండర్డ్స్ పై ముగిసిన శిక్షణ తరగతులు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి ఆధ్వర్యంలో సర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు ఇచ్చిన నాలుగు రోజుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. అనంతరం జెడి కన్స్యూమర్ ఎఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సాయికుమార్ మాట్లాడుతూ, మొత్తం 763 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారని, గ్రామస్థాయిలో ప్రజలకు స్టాండర్డ్స్ పై అవగాహన కలిగించడం ముఖ్య ఉద్దేశమని, గ్రామ పంచాయతీలలో కొనుగోలు చేసే ఎలక్ట్రికల్ సామాన్లు, రోడ్లు వేయడానికి ఉపయోగించే సిమెంట్, మార్కు కలిగి ఉన్నాయా లేదా అనేది పరిశీలించుకోవచ్చని, కిచెన్లో ఉపయోగించే గ్యాస్ సిలిండర్, ప్రెషర్ కుక్కర్ మరియు ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, బంగారం మొదలైనవి నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేదా అనేది పరిశీలించి మోసాన్ని అరి కట్టవచ్చు, ప్రమాదాల నివారించవచ్చు, మొదలైన అంశాలపై సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించామన్నారు.

జగనన్న కాలనీల ఇళ్ళ పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని 46వ డివిజన్ 5వ సచివాలయం పరిధిలోని కేఎల్ పార్కులో శనివారం నగర మేయర్ భాగ్యలక్ష్మి 323 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీల ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇళ్ల స్థలాలను ఇవ్వటమే కాకుండా ఇళ్ళ రిజిస్ట్రేషన్ కూడా చేసిన ఇస్తున్నట్లు తెలిపారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే పేదరికం, నిరుద్యోగుల సమస్యలు తగ్గుతాయని, మహిళలు ఆర్థికంగా బలపడతారని, స్కూల్ పిల్లలందరూ ఇంగ్లీష్ మీడియంలో చదివి రాష్ట్రంలోనే కాక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించగలుగుతున్నారన్నారు. మిడ్ డే మీల్స్ పథకాలతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని కల్పిస్తూ ఆరోగ్యవంతులుగా చేస్తూ ఒక మేనమామల జగనన్న విద్యార్థులను చూసుకుంటున్నారు తెలిపారు. రాష్ట్రంలో వాలంటీర్, సచివాలయం వ్యవస్థకు నాంది పలికి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ తక్షణం వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ హెలెన్, సచివాలయం, యూసీడీ సిబ్బంది పాల్గొన్నారు.

నగర కీర్తి కిరీటంలో మరో కలికితురాయి రివర్ ఫ్రంట్ పార్క్

- స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ నగర కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా రివర్ ఫ్రంట్ పార్క్ నిలువనుందని రానున్నదని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరాన రిటైనింగ్ వాల్ వెంబడి కృష్ణలంకలోని కనకదుర్గ వారధి నుంచి పోలీస్ కాలనీ డీపీ స్టేషన్ వరకు విజయవాడ రివర్ ఫ్రంట్ పార్క్ నిర్మాణ పనులను శ్రీలక్ష్మి శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్న ట్రీ కెనాపి పెయింటింగ్ అత్యంత సుందరంగా ఉండాలని, కాలుష్యరహితమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు కనుల విందుగా ఉండే మొక్కలను ఏర్పాటు చేసి పనులను తక్షణమే మొదలు పెట్టాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్‌పై ఖచ్చితంగా రైలింగ్ ఏర్పాటు చేయాలని, పార్క్ ఆవరణలో ప్రజలకు విశ్రాంతిరి సిట్టింగ్ బెంచెస్‌లను ఏర్పాటు చేసి త్వరలో రివర్ ఫ్రంట్ పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ మహేష్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా.రత్నావళి, ఏడీహెచ్ రామ్మోహన్, ఈఈ ఏఎస్ఎన్ ప్రసాద్, డీఈ పురుషోత్తం పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర- కంచికచర్ల: రోడ్డు ప్రమాదాలు నివార ణకు ఎసిపి ఆదేశాలతో రూరల్ సిఐ పి చంద్ర శేఖర్ అధ్వర్యంలో ఎస్ఐ సుబ్రహ్మణ్య వారి సిబ్బందితో కలిసి శనివారం నాడు నెహ్రూ సెంటర్ నందు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ ప్రమాదాల నివారణకై ప్రత్యేక దృష్టి సారించా మని,రోడ్డు ప్రమాదాల పట్ల వాహన చోదకులకు శనివారం తమ సిబ్బందితో కలిసి అవగాహన కల్పిస్తున్న క్రమంలో నెంబరు ప్లేట్లు లేకుండా, లైసెన్సు లేకుండా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా రహదారిపై ప్రయాణం కొనసాగిస్తు న్న వారిని ఆపి వారికి రోడ్డు ప్రమాదాలపై అవగాహ న కలిపిస్తు సరైన పత్రాలు లేని వారికి జరిమానా లు విధించడం జరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలకు బైకు ఇచ్చేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,రోడ్డు ప్రమాదాల గురించి పిల్లలకు వివరించాలని 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని తెలియజేశారు. వాహనచోదకులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసు వారికి సహకరించాలని అన్నారు. వాహనముల సైలెన్సర్ల మఫ్లర్ తొలగించి డ్రైవింగ్ చేయరాదన్నారు.

చంద్రబాబు సెంటు భూమి ఇవ్వలేదు ఎమ్మెల్యే చెరుకూరి

విశాలాంధ్ర-పోడూరు: చంద్రబాబు 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసినా పేదలకు ఎక్కడా ఒక సెంటు భూమి ఇవ్వలేదని రాబోయే రోజుల్లో ఏం చేస్తాడో చెప్పడని ఎమ్మెల్యే ఆచంట ఎమ్మెల్యే చెరుకూరి శ్రీరంగనాథరాజు ఎద్దేవా చేశారు. పోడూరు మండలంలోని ఆచంట నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎనిమిది గ్రామాల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను శనివారం పోడూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జగనన్న లేఔట్ల పేరుతో గ్రామాలలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలలో 80 శాతం మంది ఇల్లు కట్టుకున్నారని మిగిలిన వారివి నిర్మాణస్థితిలో ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పేదల సంక్షేమమే ధ్యేయంగా కాలనీలు ఏర్పరిచి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వటమే కాకుండా ఇంటి నిర్మాణానికి నిధులు ఇవ్వటం జరిగిందన్నారు. జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయితే ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు మరిన్ని పథకాలను అమలు చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు మాట్లాడుతూ పేదల సొంత ఇల్లు కలను ముఖ్యమంత్రి జగన్ నెరవేర్చారని రానున్న ఎన్నికలలో ఆచంటలో వైసీపీ పార్టీని మళ్ళీ గెలిపించాలని కోరారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణ రాజు, ఎంపిటిసి పోడూరి నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు శివాజీ రాజు, తహశీల్దార్, ఎంపీడీవో, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

తండ్రి కుమారులకు ఆదర్శం

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: భుజాల ఎత్తు వరకు వచ్చిన పుత్రుడిని ఒక స్నేహితుడి మాదిరిగా చూడాలననేది ఒక మంచి భావన. ఈ గొప్ప విషయాన్ని మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) కొద్ది సంవత్సరాలుగా తూచ తప్పకుండా పాటిస్తున్నారు.ఆయన ఏకైక కుమారుడికి తన తండ్రి పేర్ని కృష్ణమూర్తి పేరు పెట్టుకొని గౌరవించి ముద్దుగా కిట్టుబాబని ఆప్యాయంగా పిలుచుకొంటారు. మార్చి 2 వ తేదీ పేర్ని కిట్టు జన్మదినోత్సవం ఈ ప్రాంతంలో ఒక పండగ లాంటి వాతావరణం ఇటీవల అలుముకొంటుంది. కిట్టు బాబు చిన్నవయస్సులో ఎంతో ప్రజాభిమానం సంపాదించుకొన్నారు. హైస్కూల్ స్థాయిలోనే పేర్ని నాని తనతో పాటే వివిధ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా చేశారు. మంచి పనులతో అందరిని ఆకట్టుకోవడం, పెద్దలను ఎంతో గౌరవించడం చిన్నవారితో ఆప్యాయంగా మెలగడం వంటి ఎన్నో మంచి లక్షణాలు వెన్నతో పెట్టి నేర్పించారు మంత్రి పేర్ని నాని కేవలం నియోజకవర్గంలోనే కాక ఎన్నో మంచి సేవా కార్యక్రమాలతో రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులను సంపాదించుకొన్న పేర్ని కిట్టు తన తాత గారి తండ్రి గారి కీర్తిని మరింతగా పెంపొందిస్తున్నారు. భీమవరంలో ఇంజినీరింగ్ పట్టభద్రుడైన పేర్ని కిట్టు ఉన్నత చదువులకు విదేశాలు వెళ్ళవలసిన సమయంలో 2020 లో కరోనా మన ప్రాంతంలో తన పంజా విప్పింది.వేలాదిమంది ఆ మహమ్మారీ బారిన పడ్డారు. మచిలీపట్నం నియోజకవర్గం ఏ ప్రాంతంలో చూసిన కరోనాతో ప్రాణాలు కోల్పోయినవారు వివిధ కూడళ్లలో ఫ్లెక్సీ ల రూపంలో స్తంభాలకు వేలాడుతూ కనిపిస్తూ విషాద వాతావరణం వాడ వాడల నెలకొని ఉండేది. అటువంటి క్లిష్ట సమయంలో తన తండ్రి మంత్రి పేర్ని నానికి బాసటగా నిలిచాడు పేర్ని కిట్టు. మంత్రి పేర్ని నాని వివిధ క్వారంటైన్లలో వెళ్లి రోగులకు అందుతున్న చికిత్స గురించి వైద్యసేవల విషయమై సమీక్షలు నిర్వహిస్తూ బాధితులకు మెరుగైన వైద్యం ఏర్పాటుచేస్తూ, మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో 400 ఆక్సిజన్ బెడ్లను సిద్ధం చేసి సామాన్యులకు సైతం మెరుగైన ఉచిత వైద్యం కల్పించారు. మరోవైపు రెడ్ జోన్లలో ప్రజలకు

నిత్యావసర సరుకులు కూరగాయలు అందించే సేవా కార్యక్రమాలలో తలమునకలై మంత్రి పేర్ని నాని ఉండేవారు.26 ఏళ్ల వయస్సు లేని పేర్ని కిట్టు సైతం తన తండ్రి బాటలో నిస్వార్ధమైన ప్రజాసేవ చేశారు. ఎందరో కోవిడ్ పాజిటివ్ వచ్చినవారి వద్దకు నేరుగా వెళ్ళి వారికి ఎంతో మనో ధైర్యం కల్పించారు. ఆసుపత్రులలోనే పేర్ని కిట్టు దినచర్య మొత్తం ముగిసేది. ఈ నేపథ్యంలోనే రెండుసార్లు పేర్ని కిట్టూకు కరోనా సోకింది. అయినప్పటికీ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యం లభించిన తర్వాత మళ్ళీ కోవిడ్ పాజిటీవ్ సోకిన రోగుల మధ్య ఉంటూ వారికి మంచి వైద్యం అందించడం గమనించిన పలువురు ఆరోగ్య సిబ్బంది వైద్యులే ఆశ్చర్యం వ్యక్తం చేయడం గమనార్హం. నిత్యం ప్రజా సంబంధాలు కొనసాగించే మంత్రి పేర్ని నాని కార్యాలయానికి వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలు విన్నవించుకొనేందుకు రెండు మూడు వందల మంది ఆయన కార్యాలయానికి వస్తుంటారు. వారి ఇబ్బందులు విని పరిష్కార మార్గాలను అన్వేషించే యోచనలో తలమునకలై మంత్రి పేర్ని నాని ఉంటే, మరోవైపు పేర్ని కిట్టు ఉదయం ఏడు గంటలకే ప్రజల వద్దకు వచ్చి వారి కష్టాలు ఓపిగ్గా వింటూ తన నాన్నగారి దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు బాసటగా నిలవడం నిత్యకృత్యం. జిమ్ చేయడం, క్రికెట్ ఆడటం తన హాబీలు కాగా, క్రీడలు పట్ల ఎంతో ఆసక్తి చూపే కిట్టు బాబు ఎన్నో పాఠశాలలకు తానె స్వయంగా క్రీడా పరికరాల కిట్లు పలు సందర్భాలలో అందించారు. సజ్జనులతో చేసే స్నేహం శుక్లపక్ష చంద్రుడి లాంటిదని, దుర్జన స్నేహం కృష్ణపక్షంలోని చంద్రుడిలా క్షీణిస్తుంటుందని అందుకే యుక్తాయుక్త వివేచనతో స్నేహబంధం ఏర్పరచుకోవాలని మంత్రి పేర్ని నాని తరచూ కిట్టు బాబుకు చెబుతూ ఉంటారు. సదుపదేశమందించేవారు, కర్కశమనిపించినా శ్రేయోదాయకంగా మాట్లాడేవారు, నిజాన్ని నిష్కర్షగా చెప్పేవారు నిజమైన స్నేహితులు. పాపపు పనులను చేయనీయకుండా, హితవు పలుకుతూ, సత్కార్యాల్లో పాల్గొనేలా చేస్తూ, రహస్యాలను అతి గోప్యంగా ఉంచుతూ, మంచి గుణాలనందరికీ తెలియజేస్తూ, ఆపద సమయాల్లో ఆదుకుంటూ, అవసరానికి ఆసరాగా ఉంటూ, ఎప్పటికప్పుడు సాయపడుతూండేవారే సన్మిత్రులని భర్తృహరి సలక్షణంగా వివరించాడని వివరిస్తుంటారు. రామాయణంలో శ్రీరామచంద్రుడంతటి వాడికి సుగ్రీవుడు, హనుమంతుడు మిత్రులు గా సహకరించారు. శ్రీకృష్ణుడు, కుచేలుడు బాల్యమిత్రులు కాబట్టే ఎన్నో ఏళ్ల తరవాత కలుసుకున్న కుచేలుణ్ని ఆదరించి, కౌగిలించుకొని, పాదాలు కడిగి సింహాసనంపై కూర్చోబెట్టుకొని, సగౌరవంగా ఆత్మీయతను పంచాడు శ్రీకృష్ణుడు. కుచేలుడికి అఖండ సంపద చేకూర్చాడు. అదే స్నేహభాగ్యం.రారాజు సుయోధనుడు కర్ణుడితో కుదిరిన స్నేహానికి చిహ్నంగా అభిమాన పురస్సరంగా అర్ధసింహాసన గౌరవం అందించాడు. స్నేహం విలువను పెంచాడని వివరిస్తుంటారు.

రాజ్యసంరక్షణలో చంద్రగుప్తుడికి చాణక్యుడు, శ్రీకృష్ణదేవరాయలకు తిమ్మరుసు స్నేహితుల్లా వ్యవహరించారు. స్నేహబంధంలో కష్టం ఇష్టం అవుతుంది. దుఃఖం సుఖంగా పరిణమిస్తుంది. ఆపద సంపదగా గోచరిస్తుంది. స్నేహం అనే రెండక్షరాల్లో ఒకటి నీవు, మరొకటి నేనుగా ప్రకాశమానం కావాలి. ఒకరికోసం మరొకరుగా జీవించాలి. స్నేహభావం దినదిన ప్రవర్ధమానం కావాలి. ఈ తండ్రి కుమారుల స్నేహబంధమే మధురాతి మధురం.. ఎందరో తండ్రి కుమారులకు ఆదర్శం !!

ఎన్నికల విజయవంతానికి ప్రవర్తనా నియమావళి కీలకం

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్నికలు స్వేచ్ఛగా, నిజాయితీగా, ప్రశాంతంగా విజవంతం కావటానికి ప్రవర్తనా నియమావళి కీలకంగా వ్యవహరిస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికలను పర్యవేక్షించి అమలు చేసే ఎంపీడీవోలు, మున్సిపల్, జోనల్ కమిషనర్లుకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ సీజన్ మేనేజ్‌మెంట్‌లో ప్రవర్తనా నియమావళి ఒక భాగమన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందన్నారు. అధికారులు ఎన్నికల సం ఘం మార్గదర్శకాలు, నియమ నిభందనలు, చట్టాలపై పూర్తి అవగాహక కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం నమోదు చేయాల్సిన సెక్షన్లపై అవగాహన ఉండాలన్నారు. ఎన్నికల సంఘం ప్రకటన ద్వారా నిర్ణయించిన వ్యయాన్ని తెలిపే రికార్డును నిర్వహించాలన్నారు. సాధారణ ప్రవర్తనా నియమావళిలో భాగంగా రాజకీయ పార్టీగాని, అభ్యర్థిగాని ఎన్నికల ప్రచారానికి దేవాలయం, మసీదు, చర్చి వంటి ప్రార్థనా మందిరాలను వేదికలుగా వినియోగించరాదన్నారు. యజమానుల అనుమతిలేకుండా భవనాలపై పార్టీ అభ్యర్థులు, అనుచరులు జెండాలను, పోస్టర్లును, స్లోగన్లు రాయరాదన్నారు. పార్టీ ప్రచారానికి ముద్రించే కరపత్రం, పోస్టర్లపై ముద్రించే వాఈరి వివరాలు & రపచురణ కర్త పేరు, చిరునామా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో అభ్యర్థులు ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ యోనిటరింగ్ కమిటీ నుంచి అనుమతి పత్రం పొందాలన్నారు. వార్త పత్రికల్లో ప్రచురితమయ్యే పెయిడ్ న్యూస్‌ను గుర్తించాలన్నారు. స్థానిక అధికారుల నుంచి అనుమతి లేకుండా పార్టీగాని, అభ్యర్థిగాని బహిరంగ సమావేశాలు నిర్వహిచరాదన్నారు. ప్రచారంలోను, నామినేషన్ దాఖలు సమయంలో వాహనాల పరిమితిపై నిబంధన ఉందన్నారు. రాజకీయ పార్టీలను ప్రభావితం చేసే సంబంధిత దేవ, రాష్ట్ర, స్థానిక నాయకుల విగ్రహాలను కప్పి ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త పథకాలను, ప్రాజెక్టులతను, పనులను మంజూరు చేయరాదని, ఏ విదమైన ఆర్థిక గ్రాంట్లు ప్రకటించరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి నియందనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం నిర్ధేశించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్, డీఆర్‌వో శ్రీనివాసరావు, ఆర్డీవోలు భవానీ శంకర్, మాధవి, రవీంద్రరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు.

విజయ్‌శేఖర్‌కు నాట్య విజ్ఞాన్ బిరుదు ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ వారి నృత్య నీరాజనం 2024 కార్యక్రమం శనివారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై నాట్యకళతో అలరారుతూ జరిగింది. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ అహోబిల రామానుజ జీయర్ స్వామి మంగళ శాసనములతో ప్రారంభించిన వేదికపై ప్రఖ్యాత నాట్యాచార్యులు కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార స్వీకర్త కె విజయ శేఖర్ నాట్య విజ్ఞాన్ బిరుదును సుప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు వేదాంతం రాధేశ్యామ్ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రఖ్యాత కూచిపూడి, భరతనాట్య ఆచార్యులు, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్ కార్యనిర్వాహకులు ఘంటసాల పవన్ కుమార్ వ్యాఖ్యాతగా సభాధ్యక్షులుగా వ్యవహరించగా బిరుదు ప్రదాన సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తటవర్తి సూర్యనారాయణ జ్యోతి ప్రకాశనం చేశారు. గౌరవ అతిథులుగా విజివివిడిఎస్ కుమార్, ఉదయం నుంచి నిర్వహణ మాగులూరి త్రినాథాచారి చేశారు. ఘంటసాల పవన్ కుమార్ మాట్లాడుతూ సినీ నృత్యాల వైపు దృష్టి మరల్చకుండా శాస్త్రీయ నృత్యానికి ప్రాధాన్యత నివ్వాలని, శాస్త్రీయ నృత్య పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని, కూచిపూడి నృత్యాన్ని విశ్వవ్యాపితం చేసిన వారిలో అగ్రశ్రేణులైన వెంపటి చినసత్యం వంటి వారి నాట్యశైలిని కాపాడుతూ కీర్తినార్జించిన సన్మాన గ్రహీత విజయ శేఖర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రాదేశ్యామ్ మాట్లాడుతూ నాట్య అభ్యాసం చేసే ప్రతి ఒక్కరికి సంగీతం, లయ వాద్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మరింత రాణించడానికి, బోధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.సభా కార్యక్రమానికి ముందు నృత్యాలయ వ్యవస్థాపకుడు నాట్యాచార్య సప్పా శివకుమార్ శిష్య బృందం గీతిక, భవ్య, అవినాష్, నియతి, గాయత్రి, మోక్షాంకిత, శ్రావ్య, శ్రీలక్ష్మి మహాదేవ శివ శంభో, భామాకలాపం, అదివో అల్లదివో, శివాష్టకం అంశాలను నయనానందకరంగా ప్రదర్శించారు. వీరికి శాంతి గాత్ర సహకారం అందించగా వాద్య సహకారం కుమార్ బాబు, హరనాథశాస్త్రి లు అందించారు. నట్టువాంగం సప్పా శివకుమార్ చేశారు. అదే వేదికపై దాదాపు 70 మంది నాట్యాభ్యాసకులు, వర్ధమాన నాట్య కళాకారులు ఉదయం నుంచి వేదికపై ప్రదర్శననిచ్చారు. వారికి నాట్య దీపిక, బసవనంది అవార్డులను నృత్యాలయ వారు ప్రదానం చేశారు.

విజయవాడ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి రివర్ ఫ్రంట్ పార్క్

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి రానున్నదని కృష్ణానదీ తీరాన రిటైనింగ్ వాల్ వెంబడి కృష్ణలంకలో కనకదుర్గ వారధి నుంచి పోలీస్ కాలనీ డిపి స్టేషన్ వరకు విజయవాడ రివర్ ఫ్రంట్ పార్క్ ఎంతో సుందరంగా నిర్మాణం అవుతుందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై. శ్రీలక్ష్మి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఆమె శనివారం అక్కడ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. నగర ప్రజలను ఎంతగానో ఆకట్టుకునేలా ట్రీ కెనాపి పెయింటింగ్, కాలుష్యరహితమైన వాతావరణం కోసం మొక్కలను పెట్టాలని, రిటైనింగ్ వాల్ పై ఖచ్చితంగా రైలింగ్ ఏర్పాటు చేయాలని, పార్క్ ఆవరణలో ప్రజలకు విశ్రాంతి కొరకు సిట్టింగ్ బెంచెస్ ను ఏర్పాటు చేయమని, అత్యంత త్వరగా రివర్ ఫ్రంట్ పార్క్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అడిషనల్ కమిషనర్ (జనరల్)ఎ మహేష్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి , ఏ డి హెచ్ రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్)ఏ ఎస్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఇంజనీర్ (పార్క్స్)పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బోధనా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-ముదినేపల్లి: మండలం లోని పెదపాలపర్రు ఈదర శోభనాద్రి చౌదరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాల విద్యార్థులకు, 1987 సంవ త్సరం పదవతరగతి పూర్వ విద్యా ర్థులు (గోల్డెన్ ఫ్రెండ్స్) శనివారం బోధనా సామాగ్రి అందజేశారు. దివం గత బొప్పన బాబు రావు చారిటీస్ తరుపున, అన్విత గ్రూప్ సీఎండి బొప్పన అత్యుత రావు వీటిని సమకూర్చగా సంస్థ డైరెక్టర్, 1987 బ్యాచ్ విద్యార్థి నాగభూషణం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంత కుమారికి వీటిని అందచేశారు. పెదపాలపర్రు సహకార పరపతి సంఘం అధ్యక్షుడు బొప్పన ప్రసాద్, ఈదర సీతారామయ్య, బొప్పన శ్రీనివాస్, ఫణి ఆనంద్ పాల్గొన్నారు.

కేశినేని నాని వ్యాఖ్యలపై టీడీపీ నాయకులు అగ్రహం

విశాలాంధ్ర-వీరులపాడు: అబద్ధాల పెద్దన్నకు దాబు మాటల దొర తోడంట అని వీరులపాడు తేదేపా మండల పార్టీ అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాస్ కుమార్ ఎద్దేవా చేసారు.గురువారం రాత్రి చౌటపల్లి గ్రామం లో జరిగిన సభలో కేశినేని నాని చేసిన వ్యాఖ్యలపై శనివారం జుజ్జూరు గ్రామంలోని మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో తెదేపా నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కొంద్రగుంట మాట్లాడుతూ తెదేపా కార్యకర్తల ఓట్లతో గెలిచి, వైకాపా నాయకుల పంచన చేరి నువ్వు మాట్లాడే మాటలు నీకైనా అర్ధమవుతున్నాయా అని ప్రశ్నించారు. నువ్వు చేశానని చెప్తున్న ప్రతి పని నీకు తెదేపా పెట్టిన ఎంపీ అనే భిక్ష ద్వారా వచ్చిన నిధులే అని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఎంపీ నిధులతో శంఖుస్థాపన చేసిన "కొణతాలపల్లి - జయంతి " ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన రోడ్డు పూర్తి చేశారా అని ప్రశ్నించారు.అంతకన్నా ముందే మీ నిధులతో చౌటపల్లిలో మీరు శంఖుస్థాపన చేసిన సీసీ రోడ్డు పూర్తి చేశారా అని అడిగారు.అవసరానికో మాట మాట్లాడుతూ, ఎన్నికల కొక పార్టీ మార్చే నువ్వు దేవినేని ఉమా టికెట్ గురించి మాట్లాడే అర్హత కేశినేని నానికి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాపా రాంబాబు,తెదేపా నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో కృష్ణా జిల్లాకు ప్రధమ స్థానం

- కలెక్టర్ రాజాబాబు



విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష ఓపి వైద్య సేవలలో కృష్ణాజిల్లా రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహార్ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, అసైన్మెంట్ భూములు, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ, పరిశ్రమలకు ప్రోత్సాహం, ప్రభుత్వ ప్రాధాన్యత, భవన నిర్మాణం, ఇళ్ల రిజిస్ట్రేషన్, తదితర అంశాలపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడతలో ఒక్కో క్యాంపులో సరాసరి 486 మంది ఓపితో 236 క్యాంపులు నిర్వహించి రాష్ట్రంలో జిల్లా మొదటిస్థానంలో నిలిచిందన్నారు. రానున్న సాధారణ ఎన్నికలను సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని, ఇందులోభాగంగాఫిర్యాదుల పరిష్కారం,వాటర్ హెల్ప్ లైన్ కోసం జిల్లా ఉద్యాన అధికారి జ్యోతిని నోడల్‌అధికారిగానియమించామన్నారు. ఈ నోడల్ అధికారి జాతీయ గ్రీవెన్స్ సర్వీస్ లో నమోదయ్యే ఫిర్యాదులను, 1950 ఓటర్ హెల్ప్ లైన్ టెలిఫోన్ కాల్స్ ను కూడా సకాలంలో పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. సాధారణ ఎన్నికలు ప్రజాప్రతినిధ్యం 1951 సెక్షన్ 60 క్లాజ్ సి అనుసరించి అత్యవసర సేవ విభాగంలో 31 శాఖలను చేర్చమని కలెక్టర్ అన్నారు. అత్యవసర సేవలు విభాగంలో మెట్రో, రైల్వే, ట్రాన్స్పోర్ట్ సర్వీసెస్, పోలింగ్ కవరేజ్ నిమిత్తం ఎన్నికల సంఘం జారీ చేసిన అధీకృత లేఖలుపొందిన మీడియా ప్రతినిధులు, విద్యుత్ శాఖ, బిఎస్ఎన్ఎల్, తపాలా శాఖ, దూరదర్శన్, ఆల్‌ఇండియా రేడియో, రాష్ట్ర మిల్క్ యూనియన్ మరియు పాల సహకార సంఘాలు, వైద్య ఆరోగ్యశాఖ, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఏవియేషన్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, అగ్నిమాపక సేవలు, ట్రాఫిక్ పోలీస్, అంబులెన్స్ సర్వీసెస్, షిప్పింగ్, ఫైర్ ఫోర్స్, జైల్, ఎక్సైజ్, వాటర్ అథారిటీ, ట్రెజరీ సర్వీసెస్, అటవీ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, పోలీస్ శాఖ, సివిల్, డిఫెన్స్ మరియు హెూంగార్డ్స్, ఆహార పౌరసరపరాలు, వినియోగదారుల వ్యవహారాలు, పవర్, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, పబ్లిక్ వర్క్ డిపార్ట్మెంట్ వీరందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించబడిందన్నారు.

ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేందుకు ప్రవర్తనా నియమావళి కీలకం: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ: ఎన్నికలు స్వేచ్ఛగా, నిజాయితీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి కీలకంగా ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో గ్రామ, పట్టణ, నగర స్థాయిలో పర్యవేక్షించి అమలు చేసే ఎంపీడీవోలు, మున్సిపల్, జోనల్ కమీషనర్లకు ప్రవర్తనా నియమావళి పై శనివారం పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్‌లో ప్రవర్తనా నియమావళి ఒక భాగమన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందన్నారు. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమ నిబంధనలు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం నమోదు చేయాల్సిన సెక్షన్ల పై అవగాహన ఉండాలన్నారు. యజమానుల వ్రాత పూర్వక అనుమతి లేకుండా ప్రైవేట్ భవనాలపై పార్టీ, అభ్యర్థులు, అనుచరులు జెండాలను, పోస్టర్లను, స్లోగన్లు వ్రాయడం నిషేధమన్నారు. పార్టీ ప్రచారానికి ముద్రించే కరపత్రం, పోస్టర్లపై ముద్రించే వారి వివరాలు ప్రచురణ కర్త పేరు, చిరునామా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో అభ్యర్థులు ప్రచారానికి మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుండి అనుమతి పత్రం పొందాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం నిర్దేశించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఢిల్లీరావు అధికారులకు సూచించారు. శిక్షణ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిఆర్వో వి. శ్రీనివాసరావు, ఆర్డీవోలు బీహెచ్. భవాని శంకర్, కె. మాధవి, ఆర్. రవీంద్రరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు ఉన్నారు.

మైలవరం వీరప్పన్ వసంత కృష్ణ ప్రసాద్

- ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)

రెడ్డిగూడెం-విశాలాంధ్ర: పేద ప్రజల అభివృద్ధి కోసం అవసరమైన పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 57 నెలల పాలనలో రాష్ట్ర సంక్షేమ రాజ్యం స్థాపించారని విజయవాడపార్లమెంట్ సభ్యులు కేశినేనిశ్రీనివాస్(నాని) అన్నారు. రెడ్డిగూడెం మండల వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ఆత్మీయ సమావేశం రెడ్డిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం రాత్రి జరిగింది. మండలంలోని పాతనాగులూరు గ్రామ నుంచి రెడ్డిగూడెం పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రెడ్డిగూడెం మండంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆత్మీయ సమావేశం పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, అయోధ్య రామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం నాగులూరు గ్రామంలోని ఆరేటమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు బలగాని తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేశినేని నాని, మైలవరం సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు, మైలవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డ్ లు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలోని ఒక బీసీ వర్గానికి చెందన ఒక సామాన్యుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించం జరిగిందన్నారు. అతని గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.

వసంతపై ఫైర్.

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని విడి తెలుగుదేశం పార్టీలో చేరిన వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రాష్ట్ర అభివృద్ధి జరగలేదని హాస్యాస్పందంగా ఉందన్నారు. సొంత నియోజకవర్గంలో నందిగామలోరెండుసార్లు ఓడిపోతే మైలవరంలో సీటి ఇచ్చి గెలిపించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో మైలవరం ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, రెడ్డిగూడెం జెడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.